క్లుప్తంగా

రాష్ట్ర పోటీలకు కడియం విద్యార్థులు

కడియం: కళాఉత్సవ్ – 2023 పోటీల్లో కడియం హైస్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలుగు ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇటీవల బొమ్మూరు డైట్ కాలేజీలో జరిగిన పోటీల్లో జానపద నృత్యాలు బాలుర విభాగంలో జె.భాను ప్రకాష్, ఏకపాత్రాభినయం బాలికల విభాగంలో వై.పవిత్ర రాష్ట్రానికి ఎంపికయ్యారన్నారు. సంధ్యన, చాందినీదేవి, ప్రణవి, సూర్యగణేష్ ద్వితీయ స్థానం సాధించారన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 14, 15 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సంఘ సభ్యులు

సీటీఆర్ఐ: స్థానిక 14వ వార్డులోని ఆంధ్రనగర్ ప్రార్థన మందిరంలో మహిళల క్రిస్మస్ సంబరాలు మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఖండవల్లి షైనీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాటిక ప్రదర్శించారు. ముఖ్య అతిథులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రనగర్ సంఘకాపరి మల్లిపూడి లివింగ్ స్టన్, ఆంధ్రనగర్ పేట పెద్దలు, సంఘ కమిటీ యువత, సహకాపరి శేఖర్ జోసఫ్, ఈతకోట భావన సుధారాణి, పి.సురేష్ కుమార్, బ్రదర్ చంద్రమళ్ల రాజు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పోస్టల్ సూపరింటెండెంట్ పి.కోమల్ కుమార్ అన్నారు. రాజమహేంద్రవరం తపాలాశాఖ, ఆర్ఎంఎస్ ఉద్యోగుల ఐక్య క్రిస్మస్ వేడుకలను బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. హెడ్ పోస్ట్‌మాస్టర్ సుబ్బారెడ్డి, బైబిలు మిషన్ సీయోను ప్రార్థనా మందిరం కాపరి ఎర్నెస్ట్ మోజెస్, పి.సుందర రాజు, చిన్నబాబు, మహిమరాజు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అవసరం

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో బుధవారం హిరోషిమా, నాగసాకి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలన్నారు. అణు ఇంధన వనరుల వినియోగంపై పలు అంశాలను వివరించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

జక్కంపూడి గణేష్ పరామర్శ



చంద్రశేఖరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జక్కంపూడి గణేష్, చిత్రంలో తిరుమలరావు

రాజమహేంద్రవరం రూరల్: పితృవియోగంతో బాధపడుతున్న తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావును బుధవారం వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి జక్కంపూడి గణేష్ పరామర్శించారు. తిరుమలరావు తండ్రి చంద్రశేఖరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన చిత్రపటానికి జక్కంపూడి గణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. నున్న తిరుమలరావు సోదరులను పరామర్శించారు.

లింగ నిర్ధారణ నేరం

కంబాలచెరువు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో న్యాయమూర్తి కె.ప్రత్యూష కుమారి బుధవారం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం 1994పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భంలోని బిడ్డ ఆరోగ్య పరిస్థితి, ఇతర లోపాలను తెలుసుకునేందుకు మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించాలన్నారు.

బాధితులకు బాధ్యత చేయూత

రాజమహేంద్రవరం రూరల్/కడియం: ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బొమ్మూరు రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన వాసంశెట్టి విజయలక్ష్మి, కడియపులంక ఎస్సీపేటకు పల్లిసంపత్‌రావు కుటుంబాలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, బాధ్యత సేవాసంస్థ అధ్యక్షుడు గిరిజాల వీర్రాజు (బాబు) బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ ద్వారా బియ్యం, దుప్పట్లు, చీరలు, వంట సామగ్రి, నగదును స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్, సాంస్కృతిక విభాగం రీజనల్ కోఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈలి గోపాలం, కన్వీనర్లు సద్గుణ రామారెడ్డి, సోమన శ్రీను, ఎలుగొండ చెల్లయమ్మ, బోడపాటి సత్యనారాయణ, మరడాపు శేఖర్ పాల్గొన్నారు.

ప్రశాంత జీవనమే లక్ష్యం

సీటీఆర్ఐ: దుఃఖం, అలజడి లేకుండా ప్రశాంతంగా జీవించడమే ముక్తి జ్ఞాన ఉద్దేశమని ఏకం సేవకులు ఆష్విజీ, శైలజాజీ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాట్లాడారు. ఏకం మహాక్షేత్రం నుంచి ప్రీతాజీ, కృష్ణాజీలు ముక్తి అనుభవం అందించడానికి రెండేళ్ల క్రితం ప్రపంచ వ్యాప్తంగా ముక్తియాత్రను ప్రారంభించారన్నారు. నగరంలోని హోటల్ మంజీరలో గురువారం సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందని వార తెలిపారు.



అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు



పుష్కరాల రేవులో పూజలు



రావిచెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు

గోదారమ్మకు దీపాల హారం

- పోలి అమావాస్య రోజున పోటెత్తిన భక్తులు
- ఘాట్లలో పవిత్ర స్నానాలు



పుష్కరాల రేవులో దీపాలు వదులుతున్న కమిషనర్ దినేష్ కుమార్ దంపతులు



పోలిస్వర్గం సందర్భంగా పుష్కరాలరేవులో భక్తుల రద్దీ



తొలి దీపం వెలిగిస్తున్న ఎంపీ భరత్‌రామ్

సీటీఆర్ఐ: కార్తిక మాసం ఆఖరి రోజు బుధవారం గోదావరి తీర ప్రాంతం దీపాలతో దేదీప్యమానంగా ప్రకాశించింది. వేకువజామునుంచే పుణ్య స్నానాలకు వచ్చిన భక్తులతో ఘాట్లు నిండిపోయాయి. పోలి అమావాస్య సందర్భంగా దీపాలు వెలిగించి, నదిలో వదిలారు. కాగా.. మంగళవారం రాత్రి మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఎంపీ భరత్ రామ్ ఈ కార్యక్రమంలో పాల్గొని తొలి దీపం వెలిగించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఆలయ పాలకవర్గం చైర్మన్ ఇన్నమూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వేద ఘోషతో మార్మోగిన మార్గాని ఎస్టేట్స్



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ భరత్ రామ్, మోనా దంపతులు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణం బుధవారం పండితుల వేద ఘోషతో మార్మోగింది. ఈ నెల 16 వరకూ ఎంపీ భరత్‌రామ్ దంపతులు శ్రీ లక్ష్మీ గణపతి పూర్వక నవ చండీ రుద్ర సహిత నవగ్రహ సుబ్రహ్మణ్య మన్యు పాశుపత త్రయాహ్నిక యాగ మహోత్సవాన్ని చేపట్టారు. యాగశాల వద్ద వివిధ దేవతామూర్తులు, పవిత్ర కలశాలతో ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ మార్గశిర మాసం ఆరంభంలో లోక కల్యాణార్థం ప్రజాప్రతినిధిగా ఎంపీ యాగం నిర్వహించడం విద్యుక్త ధర్మమన్నారు. లోక హితాన్ని కాంక్షించేవారే నిజమైన ప్రభువు అని వివరించారు. ఈ యాగ ఫలితం రాజమండ్రి నగర వాసులే కాకుండా దేశ ప్రజలకూ లభిస్తుందన్నారు. సర్వ దేవతలనూ ఆవాహన చేస్తూ యాగం ప్రారంభించామన్నారు. ప్రతీ ఒక్కరూ యాగాన్ని చూసి తరించాలని పండితులు కోరారు. ఎంపీ భరత్ కుటుంబ సభ్యులతోపాటు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, నగర వాసులు పాల్గొన్నారు.

జీవుని విష్ణుపదానికి చేర్చేది రామాయణం



రామాయణ ప్రవచనాలు చెబుతున్న షణ్ముఖ శర్మ

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): వేదం చెప్పిన అనేక క్రతువులు చేయడం నేడు సాధ్యం కాకపోవచ్చు, కానీ రామాయణ శ్రవణ, పారాయణాదులు భక్తితో చేసే జీవుని విష్ణుపదానికి చేర్చేది రామాయణమని సమన్వయ సరస్వతి సామవేదం అన్నారు. స్థానిక హిందూ సమాజంలో బుధవారం ప్రారంభమైన రామాయణ ప్రవచన సభలో ఆయన స్కంద పురాణంలో చెప్పిన రామాయణ మహాత్మ్యాన్ని వివరించారు. గంగతో సమానమైన తీర్థం లేదు, తల్లితో సమానమైన గురువు లేడు, విష్ణువుతో సమానమైన దేవుడు లేడు, రామాయణం కన్నా గొప్ప కావ్యం లేదు. చతుర్విధ పురుషార్థ సాధనకు రామాయణాన్ని శ్రద్ధగా పారాయణ, శ్రవణం చేయాలన్నారు. గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలను రామాయణంలో 24 వేల శ్లోకాలలో ప్రతిష్ఠ చేశారన్నారు. బాలకాండలోని తొలి శ్లోకం భావాన్ని వివరించారు. మహామహోపాధ్యాయ శలాక రఘునాథ శర్మ మాట్లాడుతూ రామాయణానికి పౌలస్త్యవధ, సీతాయాశ్చరితం మహత్ అనే నామాంతరాలు ఉన్నాయన్నారు. మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శృంగేరీ పీఠం నుంచి వచ్చిన మంత్రాక్షతలను అందజేశారు. భాగవత విరించి డాక్టర్ టీవీ నారాయణరావు, పద్యకళా తపస్వి డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి, హిందూ సమాజం అధ్యక్షుడు న్యాపతి సుబ్బారావు పాల్గొన్నారు. ముందుగా భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు.

అన్నసమారాధన



చందన నాగేశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న సాధనాల శివ

ధవళేశ్వరం: కార్తికమాసం ముగింపు సందర్భంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బుధవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. ఏపీజీఅండ్‌బీసీ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రుడా మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ సాధనాల చంద్రశేఖర్(శివ), హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు గరగ శ్రీనివాసరావు, పందెళ్ల భానుప్రసాద్, తలారి వరప్రసాద్, హమీద్ బాషా, పెన్నాడ లక్ష్మి, కల్యాణి రెడ్డి పాల్గొన్నారు.

యూడైస్ ప్లస్‌తో సమగ్ర సమాచారం సేకరణ

కంబాలచెరువు: పాఠశాలల సమగ్ర సమాచారాన్ని యూడైస్ ప్లస్ ద్వారా సేకరించడం జరుగుతుందని అర్బన్ రేంజ్ డీఐ బి దిలీప్‌కుమార్ తెలిపారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అర్బన్ మండలంలోని ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యూడైస్ ప్లస్ వెబ్‌సైట్‌లో ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సబ్మిట్ చేయాలన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

కడియం: ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఉపవిద్యాశాఖాధికారి ఈవీఎస్ నారాయణ అన్నారు. బుధవారం ఆయన ఎంఈవో లజపతిరాయ్‌తో కలసి దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో వసతులను పరిశీలించారు.

యునెస్కో శిక్షణ ఎంతో ఉపయుక్తం

కంబాలచెరువు: శాంతియుత ప్రపంచాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్రను బలోపేతం చేసే దిశగా అధ్యాపకులకు అందిస్తున్న యునెస్కో శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏపీ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ పోల భాస్కర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలోని ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ అకాడమీలో ప్రభుత్వ కళాశాల లెక్చరర్లకు మంగళవారం ఈ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ మాట్లాడుతూ యునెస్కో, ఎంజీఐఈపీ, సీక్ ప్రోగ్రామ్‌లపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జరుగుతుందన్నారు. 17 వరకూ జరిగే ఈ శిక్షణలో సుమారు 60 మంది లెక్చరర్లు పాల్గొంటున్నారన్నారు.

రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

రాజమహేంద్రవరం రూరల్: విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. ఓఎన్‌జీసీ బేస్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన సెక్యూరిటీ అవేర్‌నెస్ వీక్-2023 సభకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓఎన్‌జీసీ సంస్థ చాలా ముఖ్యమైనదని, ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎటువంటి అపాయం, ఆపద వచ్చినా మీకు ఎల్లప్పుడూ పోలీస్ డిపార్ట్‌మెంట్ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ఆయనను ఓఎన్‌జీసీ ఎసెట్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత్ నారాయణ్ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ (లా అండ్ ఆర్డర్) రజని తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్‌ను సత్కరిస్తున్న అమిత్ నారాయణ్

వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీహరి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పిలుపునిచ్చారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆదేశాలతో బుధవారం స్థానిక 21వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇన్‌చార్జి ఏపీ రమణ నేతృత్వంలో క్షేత్రస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. శ్రీహరి మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, సిటీలో పార్టీ విజయకేతనం ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో పోలు విజయలక్ష్మి, పెద్దల శీను, పాదిలేపు నాగేంద్ర పాల్గొన్నారు.

సంహితలో జాబ్‌మేళా

సీటీఆర్ఐ: ఒరియన్ సొల్యూషన్స్, సంహిత డిగ్రీ కాలేజీ సంయుక్తంగా బుధవారం స్థానిక సంహిత కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒరియన్ సొల్యూషన్స్ ఎండి కాశీవికాస్ మాట్లాడుతూ చెన్నై ఒమెగా హెల్త్ కేర్ సర్వీసెస్‌లో ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. కాగా.. 250 మందికి పైగా విద్యార్థులు హాజరు కాగా, వారిలో 60 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఒమెగా హెల్త్‌కేర్ సర్వీసెస్ విజయన్ శేఖర్, ధరున్ కుమార్, ఒరియన్ సొల్యూషన్స్ మేనేజర్ టీనా, సంహిత డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ, శ్రీమూర్తి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని రోడ్లపై పేరుకుపోయిన బురదను ఎప్పటికప్పుడు తొలగించి, రోడ్లను శుభ్రంగా ఉంచాలని పారిశుధ్య సిబ్బందికి కమిషనరు కె.దినేష్ కుమార్ ఆదేశించారు. 39వ డివిజన్‌లో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. త్వరలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్న నేపథ్యంలో కాలువల్లో సిల్ట్‌ను తొలగించాలన్నారు.

విద్య, వైద్యానికి సీఎం జగన్ ప్రాధాన్యం

- సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్
- ఘనంగా వై ఏపీ నీడ్స్ జగన్

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 49వ డివిజన్ పరిధిలోని 93 నెంబర్ సుబ్బారావు నగర్, 15వ డివిజన్ పరిధి 30వ నెంబర్ బ్రాడీపేట, 42వ డివిజన్ పరిధి 80వ నంబర్ లలితానగర్ -2 సచివాలయాల్లో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా సచివాలయాల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించి, పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ రూ.67 వేల కోట్ల పెట్టుబడితో 127 పెద్ద పరిశ్రమలు స్థాపించడం ద్వారా 85 వేల ఉద్యోగాలు కల్పించారన్నారు. 2.5 లక్షల ఎమ్మెస్ఎంఈల ద్వారా 16.5 లక్షలు ఉద్యోగాలు సృష్టించబడ్డాయన్నారు. మూడు సచివాలయాల కేంద్రంగా రూ.44 కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమయ్యాయన్నారు. కార్యక్రమాల్లో క్లస్టర్ అధ్యక్షులు మజ్జి అప్పారావు, పెంకే సురేష్, మాజీ కార్పొరేటర్లు బర్రే కొండబాబు, మానే దొరబాబు, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జులు ముత్యాల వీర అప్పారావు, నామన వాసు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం

కడియం: ప్రజల సంక్షేమానికి సీఎం జగన్ మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. పొట్టిలంక సచివాలయం - 1 పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమం పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. చక్రవర్తి మాట్లాడుతూ పొట్టిలంక సచివాలయం -1 పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ.23 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు వాస వీరభద్రరావు, వెంకటలక్ష్మి, సిద్దిన పుల్లయ్య, వీరబాబు, బుల్లి సత్యం, సెక్రటరీ బండారు తాతారావు, హేమ తదితరులు పాల్గొన్నారు.



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

రాజమహేంద్రవరం రూరల్: ప్రజల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ నేరుగా ప్రభుత్వ ఫలాలు అందజేస్తున్నారని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. బుధవారం సాయంత్రం కోలమూరు సచివాలయం -2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన, సచివాలయ కన్వీనర్లు ప్రారంభించారు. సంక్షేమ పథకాల బోర్డును ఈవోపీఆర్అండ్ఆర్డీ తాడికృష్ణ, పంచాయతీకార్యదర్శి విజయారెడ్డిలతో కలిసి విష్ణుమూర్తి ప్రారంభించారు. మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌లను ఆవిష్కరించి కిట్లను పార్టీ గృహసారథులకు అందించారు. విష్ణుమూర్తి మాట్లాడుతూ సచివాలయం పరిధిలో సుమారు రూ.51 కోట్లతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులును చేపట్టామన్నారు. కన్వీనర్లు షేక్ చానా, ఆనెం శ్రీను, సోమిరెడ్డి సత్తిబాబు, మాజీ సర్పంచ్ అత్తిలి భీమ శంకరం, మాజీ ఉపసర్పంచ్‌లు చెరుకూరి సత్యనారాయణ, షేక్ మౌలాలి, ఎంఎం అలీ, పిన్నమరెడ్డి సూర్యచంద్రం, సోమన శ్రీను, దండమూడి మోహనరావు, అయినవిల్లి వీరభద్రరావు, కొత్తపల్లి వీరభద్రరావు, తుంటి ప్రసాద్, దారా వెంకటకృష్ణ, షేక్ బాజీ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం 19వ డివిజన్ ఆల్కాట్‌తోట2 పరిధి 47వ వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన, డివిజన్ల జేసీఎస్ ఇన్‌చార్జి కొప్పినీడి ప్రసాద్‌బాబు(రాజమౌళి) ప్రారంభించారు. సచివాలయం పరిధిలో రూ.84.5 లక్షలతో అభివృద్ధి పనులు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.13.04 లక్షలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని మిందినాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి దుంపా చంద్రారెడ్డి, సచివాలయం కన్వీనర్లు బాబ్జీరెడ్డి, మండపాక సరళ, ఇన్నీసుపేట బ్యాంకు వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ముత్యాల పోసికుమార్, పార్టీ నాయకులు కింగ్, గుత్తుల భాస్కరరావు, షేక్ ఇమామ్, అంగాడ సత్యప్రియ, దమ్ము ప్రసాద్, పడమట కామరాజు, నాగమణి, కొల్లేటి వరలక్ష్మి, మేడపాటి కృష్ణారెడ్డి, దోనిపాటి రాజేష్, జువ్వల నాగిరెడ్డి పాల్గొన్నారు.



పొట్టిలంకలో మాట్లాడుతున్న విష్ణుచక్రవర్తి



కోలమూరులో కిట్లను అందజేస్తున్న తాటికొండ విష్ణుమూర్తి



ఆల్కాట్‌తోట సచివాలయం-2లో బోర్డును ఆవిష్కరిస్తున్న మింది నాగేంద్ర